


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 18 జూన్ 2025

పేజీలు - 08


## సిద్ధమైన

# మహా గురుకులం!

**అడ్మిషన్ అంశాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష**



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: జిల్లాలోని పేద విద్యార్థులకు అధునాతన వసతులతో నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో డా. బి.ఆర్. అంబేద్కర్ బాలుర మహా గురుకులం విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బి.మఠం మండలంలో నూతనంగా ఏర్పాటైన డా.బి.ఆర్.అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో పెండింగ్ పనులు, వసతులు, విద్యార్థుల అడ్మిషన్ సంబందిత అంశాలపై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనుందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో ఈ విద్యా సంవత్సరానికి గాను ...మిగతా 2పేజీలో

## అసత్యాలు మాట్లాడటం, బురద జల్లడం రాచమల్లుకు పరిపాటి

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి 5లో

## బయపెడుతున్న

# బడి ఫీజు





- ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో భారీగా పెరిగిన ఫీజులు
- 20 శాతం పెంచిన యాజమాన్యాలు
- పెన్సిల్ మొదలు యూనిఫామ్స్ వరకు అన్ని అక్కడే కొనుగోలు చేయాల్సిందే
- తడిసి మోపెడు అవుతున్న ఖర్చులు
- సామాన్యులకు భారంగా విద్య
- కార్పొరేట్ దోపిడీపై స్పందించని విద్యాశాఖ

2లో

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే పేద, మధ్య తరగతి ప్రజల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. చదువు కొనేందుకు సిద్ధపడాల్సి వస్తోంది. ఎల్కేజీ నుంచి డిగ్రీ వరకు ప్రతి ఒక్కరూ చదువులకు సంబంధించి పుస్తకాలు, స్కూల్ యానిఫాం, బూట్లు, టై, బెల్ట్, బ్యాగులు ఇలా అన్ని రకాల వస్తువులకు వేల రూపాయలు ఖర్చు చేయాల్సి రావడంతో తల్లిదండ్రులకు ముచ్చెమటలు పడుతున్నాయి. ఆర్థిక భారంతో అల్లాడుతున్నారు. నేటి వాస్తవ పరిస్థితుల్లో నర్సరీ మొదలు కళాశాల విద్య వరకు రూ.లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఈ ఏడాది ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయని, అయినా కానీ అప్పోసప్పో చేసి పిల్లలను బడిలో చేర్పించాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాయి. పలు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు అడ్మిషన్లు ప్రారంభించాయి. పుస్తకాల కొనుగోళ్ళు, ఫీజుల వసూళ్లతో విద్యా సందడి మొదలైంది. ఫలితంగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయి. ఫలితంగా సగటు జీవి తన పిల్లలను

**ఫీజుల వివరాల అంచనా ఇలా..**

| తరగతి | ఫీజు మొత్తం (రూ.వేలల్లో) |
|---|---|
| ప్లే స్కూల్స్ | 22 – 30 |
| ఎల్‌కేజీ, యూకేజీ | 15 – 25 |
| ఒకటి, రెండు తరగతులు | 20 – 40 |
| 3, 4, 5 తరగతులు | 20 నుంచి 50 |
| 6, 7, 8 తరగతులు | 22 నుంచి 55 |
| 9, 10 తరగతులు | 25 నుంచి 75 |

## డా. ఎన్టీఆర్ వైద్య సేవల్లో నిబంధనలు ..

# ఉల్లంఘిస్తే చర్యలు



4లో

## మొక్కజొన్న...

# కంపెనీ టోకరా..



8లో

## పెండింగ్ పనులన్నీ ...

# పూర్తి చేయాలి



2లో

# సిద్ధమైన మహా గురుకులం!

(మొదటి పేజీ తరువాయి)



460 మంది విద్యార్థులతో అడ్మిషన్లను 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అడ్మిషన్లు పూర్తయ్యే నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌళిక సదుపాయాల కొరత లేకుండా.. రోడ్లు, విద్యుత్, నీటి పైప్ లైన్, గ్రీనరీ, డ్రిప్ ఇరిగేషన్ తదితర అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చాలన్నారు. ఆధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో.. చేరేందుకు అర్హులైయిన పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని ఇతర పాఠశాలల్లో చదువుతూ.. నాణ్యమైన విద్యతో పాటు వసతి సదుపాయాలు కూడా కావాలని కోరుకునే అన్ని కేటగిరీలకు చెందిన పేద విద్యార్థులకు అడ్మిషన్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఎస్సి, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల అవసరాలను గుర్తించి అవకాశం కల్పించాలన్నారు. కస్తూర్బా విద్యాలయాల్లో సీటు అందని.. అర్హులైన పేద విద్యార్థులకు మహా గురుకులంలో అడ్మిషన్ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. 2016లో ఈ గురుకులం ప్రాజెక్టు నిర్మాణానికి సంబందించి అనుమతులు, టెండర్లు కూడా పూర్తి చేసి.. రూ. 21 కోట్ల వ్యయంతో మహా గురుకులం నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. సంబందిత పనులను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందని.. మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయడంలో అలసత్వం వహించిన అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకనూ పెండింగ్ లో ఉన్న ఫర్నిచర్, కిచెన్ సామగ్రి, కంప్యూటర్స్ తదితర వస్తువులను అడ్మిషన్లు పూర్తయ్యేలోపు సిద్ధం చేయాలని సంబందిత అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, సాంఘిక సంకేమ గురుకుల విద్యాలయాల జిల్లా కో. ఆర్డినేటర్ ఉదయశ్రీ, డీఈవో శంశుద్దిన్, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. రామలింగరాజు, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, జోయల్ విజయ్ కుమార్, కాంట్రాక్టు ఏజెన్సీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# తులకు పంట పొలాల గురించి అవగాహన సదస్సు



**పులివెందుల మేజర్‌న్యూస్:** నల్లపురెడ్డిపల్లి గ్రామ రైతుసేవా కేంద్రం నందు మండల వ్యవసాధికారి అధ్యాక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఏ, డి, ఏ,ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు స్వచ్ఛందంగా పొలంపిలుస్తోంది కార్యక్రమం లో పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి అవగాహన పెంపొందించుకోవాలి అని ఆయన తెలిపారు.ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు ఉధృతి పెరిగే అవకాశం ఉందని అందువలన గెల వేయని చెట్లకు ప్రొపెకోనాజోలు 2 ఎం.ఎల్/లీటర్ హార్టికల్చర్ మినరల్ ఆయిల్ 10 ఎం.ఎల్/లీటర్ కలిపి పిచికారీ చేసుకో వాలని గెల వేసిన చెట్లకు ప్రొపెకోనాజోలు, డిఫెనాకానాజోలు మందు మిశ్రమాన్ని పిచికారీ చేసుకోవాలని, మందు పిచికారీ చేసిన తరువాత మాత్రమే తెగులు సోకినా ఆకులను కోసివేయాలని, భూమిలోని తెమను చూసుకొని తోటకు నీరు పెట్టాలని ఆయన తెలియజేసారు. ప్రస్తుతం వర్షాల తర్వాత యూరియా మరియు పొటాష్ లను డ్రిప్ లో పంపించాలని రైతులకు తెలియజేసారు. వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖిబవ, పీఎం, కిసాన్, గురించి వివరిస్తూ సబ్సిడీ కి జిప్సం కావలసిన రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఏపీసీన్స్, భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఘన జీవామృతం తయారీ విధానాన్ని రైతు లకు వివరించారు. ఈ కార్యక్రమములో ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది, రైతులు,

# భయపెడుతున్న.. బడి ఫీజు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో చదివించాలంటే ఆందోళన తప్పడం లేదు. కొందరు తల్లిదండ్రులు తమ చిన్నారులను బాగా చదివించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలనే ఆశతో ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ వైపు అడుగులు వేస్తున్నారు. అదే అదునుగా భావించిన కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలు తల్లిదండ్రుల చెవులు పిండి క్యాష్ చేసుకుంటున్నారు. అడ్మిషన్ ఫీజు మొదలుకుని టై, షూ, బెల్టులతోపాటు పుస్తకాల వరకూ అన్ని వారే సరఫరా చేస్తున్నారు. వారి వద్దే కొనుగోలు చేయాలి. బహిరంగ మార్కెట్‌లో ఒక నోట్‌పుస్తకం రూ.50 ఉంటే వారి వద్ద రూ.100 నుంచి రూ.150 వరకు ధరను నిర్ణయించారు. ఇలా ఎల్కేజీ విద్యార్థుల పుస్తకాలకే రూ.6వేల నుంచి రూ.10వేలు వసూలు చేస్తున్నారు. ఆపై తరగతులకు రూ.10 నుంచి రూ.13 వేల వరకు సమర్పించుకోవాల్సిందే. వర్క్‌పుస్తకాలు, డ్రాయింగ్ పుస్తకాలు వంటివి అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీంతో సామన్య మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. చదువును కొనలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూలి పని చేసుకునే వారు మొదలు వ్యాపారులు, అటెండర్ నుంచి ఆఫీసర్ స్థాయి వరకూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను కాన్వెంట్ చదువులను చదివించాలని ఆసక్తి చూపుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకుని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల వారు ఏటా ఫీజులు పెంచుతున్నారు. ఫీజులను నియంత్రించాల్సిన అధికారుల చేష్టలుడిగి చూస్తుండటంతో పేద, బడుగు, బలహీల వర్గాల వారికి పెనుభారంగా మారింది. సమాజ పరిస్థితులను తలొగ్గి అప్పొసప్పో చేసి పిల్లలను చదివిస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

### అన్ని మార్కెట్ ధరల కంటే డబుల్..

విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల్లో చేరిన తర్వాత విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు మొదలు యూనిఫాం, టై, బెల్ట్, షూ వంటి వాటిని కచ్చితంగా కొనుగోలు చేయాల్సిందే. అదే అదునుగా ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలు సంబంధిత వస్తువులను వారి పాఠశాలలో ఏర్పాటు చేసుకుని బహిరంగ మార్కెట్ కంటే అధిక రేట్లతో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విద్యార్థి సంఘ నాయకులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వీటిని ప్రైవేటు పాఠశాలల్లో విక్రయించకూడదు. కానీ అన్ని పాఠశాలల్లో బహిరంగంగానే దుకాణాలు తెరిచారు. ఉపాధ్యాయులను వాటికి ఇంఛార్జిలుగా నియమించి వసూళ్ళకు పాల్పడు తున్నారు. తెల్లకాగితాల నోట్ పుస్తకం బయట మార్కెట్ కొనుగోలు చేసినా అది పని కిరాదని, తమ పాఠశాల లోనే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.




### 20 శాతం పెంచిన ఫీజులు..

ఈ నెల 12వ తేదీ నుంచే అన్ని విద్యాసంస్థలు పునః ప్రారంభం అయ్యాయి. ఈ ఏడాది కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లలో 10 నుంచి 20 శాతం వరకు ఫీజులు పెంచినట్లు తెలిసింది. అదే విధంగా పుస్తకాల ధరలు భారీగా పెరిగాయి. 6వ తరగతి విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగు, యూనిఫాం, బూట్లు, టై వంటికి గతేడాది 6 వేలు ఉంటే.. ఈ ఏడాది రూ.8 వేల దాకా అవుతోందని తల్లిదండ్రులు అంటున్నారు. వీటితోపాటు పెన్నులు, పెన్సిళ్లు, పుస్తకాలు, అట్టలు వంటి అదనపు ఖర్చులు మరింత భారం అవుతున్నాయని వారు వాపోతున్నారు. ఇలా అన్ని కలిపి గతేడాది కంటే ఈ ఏడాది అదనంగా రూ.5 వేలు నుంచి రూ.10 వేల దాకా ఖర్చు పెరిగిందని ఆవేదన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. కార్పొరేట్ పాఠశాలల బహిరంగ దోపిడీతో తమకు సంబంధం లేదన్నట్లు విద్యాశాఖ వ్యవహరిస్తోంది. మౌనంగా చోధ్యం చూస్తున్నారు. దీన్ని అవకాశంగా చేసుకుని ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. విద్యా వ్యాపారానికి తెరలేపాయి. అందినకాడికి మధ్యతరగతి ప్రజలను దోచుకుంటున్నాయి.

# ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా సామాగ్రి అమ్మకాన్ని అరికట్టలేని జిల్లా విద్యాశాఖ అధికారులు అవసరమా

### ఏ ఒక్క పాఠశాల తనిఖీ చేయని మండల విద్యాశాఖ అధికారులు

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా సామాగ్రి పుస్తకాలు యూనిఫామ్ షూ బ్యాగ్ వంటి వస్తువులను విచ్చలవిడిగా ప్రైవేట్ పాఠశాలలు అమ్ముతున్నారని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆయా స్కూల్స్ పేరుతో ముద్రించిన పుస్తకాలు యూనిఫామ్ బ్యాగ్ నోట్ బుక్స్ వంటి విద్యా సామాగ్రిని విచ్చలవిడిగా స్కూళ్లలోనే ఒక పుస్తకాల అంగడి ఏర్పాటు చేసుకొని వారికి ఇష్టం వచ్చిన విధంగా రేట్లు కేటాయించుకొని 5000 నుండి 10000 వేల వరకు పుస్తకాలు అమ్ముకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తూ లక్షల రూపాయల మాఫియాకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజు కట్టడం ఒకటైతే పుస్తకాలు కొనడం కూడా స్కూల్ ఫీజు కట్టినంత భారం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, జిల్లా విద్యాశాఖ అధికారులు కానీ మండల విద్యాశాఖ అధికారులు కానీ స్కూల్స్ తెరిచి వారం రోజులు కావస్తున్న ఇంతవరకు ఏ ఒక్క అధికారి కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలను విజిట్ చేసిన దాఖలాలు లేవని ఇంతవరకు ఏ ఒక్క పాఠశాలలో పుస్తకాల అమ్మకాన్ని అడ్డుకొని సీజ్ చేసిన దాఖలాలు లేవంటే వీరు ఏమైనా నిద్రపోతున్నారా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు, దీన్ని బట్టి చూస్తే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా సామాగ్రి అమ్మడం పట్ల విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటే దీని వెనుకల వీరి మధ్య ఏదో పెద్ద



మాఫియా జరుగుతుందని వారు విమర్శించారు, విద్యార్థుల కోసం పనిచేస్తున్న విద్యాశాఖ అధికారులు లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ ఆఫీసులకే పరిమితమై విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా తెలిసినా తెలియనట్లుగా వ్యవహరిస్తున్న ఇటువంటి విద్యాశాఖ అధికారులు అవసరం లేదని తక్షణమే విధుల నుండి తొలగించాలని వీరి వల్ల విద్యార్థులకు ఎటువంటి ఉపయోగం లేదని వీరికి జీతాలు కూడా అవసరం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇటువంటి అవినీతి జిల్లా విద్యాశాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని కోరారు.

# పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలి

### ఇంజనీరింగ్ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**వైయస్సార్ కడప - మేజర్‌న్యూస్:** జిల్లాలో పెండింగ్ లోవున్న అన్ని రకాల నిర్మాణ పనులను..త్వరితగతిన పూర్తి చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. డిఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతిపై.. ఆయా శాఖల ఇంజనీరింగ్,వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధిలో భాగంగా.. జిల్లా మినరల్ ఫండ్ ద్వారా నిర్మిస్తున్న వివిధ రకాల పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో చేపట్టిన అన్ని రకాల నిర్మణాలను నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల సమన్వయ సహకారంతో.. ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే.. ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా.. పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, గనులు భూగర్భ శాఖల పరిధిలో పురోగతిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొని రావాలన్నారు.

ఈ కార్యక్రమంలో సి పి వో హాజరతయ్యా,డి ఆర్ డి ఏ పిడి రాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. ఏడుకొండలు,పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి,గనులు భూగర్భ శాఖ డిడి వెంకట సాయి, హౌసింగ్ పీడీ రాజా రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుందితో అవగాహన కలిగి ఉండాలి

### మండల వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి
### వివిధ రకాల పంటలు, పథకాలపై అవగాహన




**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రతి రైతు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా పథకాల గురించి అవగాహన కలిగి ఉండాలని, వీటిపై లబ్ది పొందాలని వేంపల్లె మండల వ్యవసాయ అధికారి రవిశంకర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని బక్కన్నగారిపల్లి, వెలమవారిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు స్వచ్ఛందంగా పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ శాఖ అమలు చేసే పథకాలను అవగాహన కలిగిండాలన్నారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత, వివిధ రకాల పంటల్లోని రకాల ఎంపిక, విత్తనశుద్ధి, నూతన పద్దతుల గురించి వివరించారు. సకాలంలో సాగులో సలహాలు సూచనలు రైతులకు అందించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందేలా తీర్చిదిద్ది అధిక ఆదాయం వచ్చేందుకు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. వ్యవసాయ పనిముట్లు, మేలు రకం విత్తనాలు కావాలని రైతులు కోరారు. అలాగే కిసాన్ డ్రోన్ గ్రూప్ తయారు చేయాల్సిందిగా, వీటి ద్వారా 80 శాతం మేర సబ్సిడీ అందిస్తామని ఆయన వెల్లడించారు. అలాగే మిరప, పత్తి పంటలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా
# సృజన కుమారి నియామకం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల వ్యవసాయ అధికారిగా సృజన కుమారి నియామకం అయినారు. ఈ మేరకు ఆమె పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డి జమ్మలమడుగు బదిలీ అయ్యారు. పొద్దుటూరు వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో సాంకేతిక అధికారిగా పనిచేస్తున్న సృజన కుమారి ఎర్రగుంట్ల మండలము వ్యవసాధికారిగా బదిలీ అయినారు. గతంలో ఎర్రగుంట్ల మండల వ్యవసాయ అధికారిగా ఈమె పని చేశారు.

# వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చేస్తాము

### ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు విషయంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి
### విద్యుత్ శాఖ ఏఈ వెంకట మహేష్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలో విద్యుత్ వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధిక సామర్థ్యం గల ఐదు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అంబేద్కర్ సర్కిల్, రెడ్డి నగర్, దేశాయి మహల్, బంగ్లా, టిప్పర్ గౌస్ వీధులలో ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఏ ఈ వెంకటమహేష్ తెలిపారు. భవిష్యత్తులో అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటుకు కొన్ని ప్రాంతాలను గుర్తించామని, వాటి ప్రతిపాదనలు తయారుచేసి మంజూరు అయిన తర్వాత ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణంలో వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చేస్తామన్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు అవసరమైన స్థలం విషయంలో వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పట్టణంలో రెండు ఫీడర్ల ద్వారా మాత్రమే విద్యుత్ సరఫరా జరుగుతుందని, త్వరలో 4వ ఫీడర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఫీడర్ లో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తినప్పుడు ఎక్కువమంది వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఉంటుందన్నారు.

# కొలతలు తక్కువగా ఉన్న గృహాలను గుర్తించి పన్నులు విధించిన మునిసిపల్ అధికారులు.!

### సిబ్బందిని అభినందించిన కమిషనర్ నరసింహారెడ్డి




బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో గృహాలు నిర్మించి గతంలో తక్కువ కొలతలతో విస్తీర్ణం చూపించి తక్కువ పన్ను కట్టే గృహాలను గుర్తించాలని కమీషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్ర ప్రదేశ్, వారు మున్సిపాలిటీ పరిధిలో ప్లాన్ అప్రూవల్ లేకుండా నిర్మాణాలు చేపట్టిన గృహాలకు పన్ను చెల్లించకుండా అదేవిధంగా నిర్మాణాలు చేపట్టిన గృహాల పన్ను కొలతలు తక్కువగా ఉన్న వాటిని గుర్తించి పన్నులు విధించి నెలలోపు రెవిన్యూ పెంచవలసిందిగా ఆర్‌ఓసి.నెం. 14034/208/2019 కె.1(10489434/2025), తేది 14-05-2025. ద్వారా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మునిసిపల్ రెవెన్యూ అధికారులు ఫీల్డ్ విసిట్ చేసి ప్రతి ఇల్లు చెక్ చేసి పన్ను విధించనీ, పన్ను కొలతలు తక్కువగా ఉన్న వాటిని గుర్తించి పన్ను పరిధిలోకి తీసుకొని వచ్చారన్నారు. పన్ను బకాయి దారులందరూ కూడా సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రతి గృహాన్ని పరిశీలించి పన్ను విధించని, పన్ను కొలతలు తక్కువగా ఉన్న వాటిని గుర్తించి పన్ను పరిధిలోకి తీసుకవచ్చి పురపాలక సంఘానికి ఆదాయం వచ్చేలా కృషి చేసిన మునిసిపల్ రెవిన్యూ సిబ్బందిని, వార్డు అడ్మిన్ సెక్రెటరీ లను మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ అధికారులు అడ్మిన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



**తొండూరు, మేజర్‌న్యూస్ :** తొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోప్రపంచ కరువు,ఎడారి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం ఉపాధ్యాయులు కేవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో పలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ భూమి కరుస్తున్న వేళ, ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి సంరక్షించాలి. ఇవే భవిష్యత్ తరాలకు హరిత వారసత్వంగా మిగులుతాయి, అని తెలిపారు.పాఠశాల ప్రాంగణం హరితవనంగా మారే దిశగా చేసిన ఈ ప్రయత్నం స్థానికంగా అభినందనలందుకుంది. అంతేకాక, విద్యార్థుల్లో పర్యావరణం పట్ల బాధ్యతను కల్గించడంలో ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషించనుంది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# వైయస్‌ఆర్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శిగా దేవర శ్రీనివాసుల రెడ్డి నియామకం



**తొండూరు, మేజర్‌న్యూస్:** వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తాజాగా తీసుకున్న కీలక నిర్ణయం ప్రకారం, తొండూరు మండలం చేర్లోపల్లి గ్రామానికి చెందిన దేవర శ్రీనివాసుల రెడ్డిని కడప జిల్లా వైయస్‌ఆర్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహా న్ రెడ్డి స్వయంగా ఆమోదించడమే కాకుండా, పార్టీ వర్గాల్లో ఇది హర్షాతిరేకాన్ని కలిగించింది.శ్రీనివాసుల రెడ్డి పలు సంవత్సరాలుగా పార్టీకి అంకిత భావంతో సేవలందిస్తూ, గ్రామ స్థాయిలో నుండి మండల స్థాయిలో పార్టీకి విశ్వాసార్హుడిగా నిలిచారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. పార్టీ కార్యకర్తల సందేశం ప్రకారం – "శ్రీనివాసుల రెడ్డి నియామకం ద్వారా జిల్లా కమిటీకి పునాది బలపడింది." ఇప్పటి నుండి పార్టీకి అన్ని కార్యక్రమాల్లో ప్రజల మధ్య ప్రచారం, సంఘాల సమన్వయం, సోషల్ మీడియా ప్రాచుర్యం వంటి బాధ్యతలు శ్రీనివాసుల రెడ్డి నిర్వర్తించనున్నారు. పార్టీ అభివృద్ధి, సిద్ధాంతాల వ్యాప్తి కోసం ఆయన సేవలు మరింత విస్తృతం కానున్నాయని సమాచారం.ఈ పదవికి తనను ఎంపిక చేసినందుకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మండల ఇన్చార్జ్ వైఎస్ మదన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన

### మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** కమలాపురం మండల పరిధిలోని టీ చదివిరాళ్ల, రామచంద్రాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి ఆమె మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్యతను, జీవన ఎరువులు, జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి, సుడోమోనాస్ వాడకమును గూర్చి వివరించడం జరిగింది. అపరాల ఉత్పత్తి కొరకు మేలైన రకాలను ఎంపిక చేసుకోవాలని తెలియజేశారు. ఉత్పాదుకలపై చీడ పీడల ప్రభావము వాటి నివారణ ను గూర్చి వివరించడం జరిగింది. ఇమిడా క్లోప్రిడ్ 600 ఎస్.ఎఫ్ 5 ఎం.ఎల్ లేద దయో మిథాగ్జామ్ 70 డబ్ల్యూ ఎస్5 గ్రా.. కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసినట్లయితే పైరుని తొలి దశలో వైరస్ తెగుళ్లను వ్యాపింపచేయు రసం పీల్చే పురుగుల భారి నుండి కాపాడుకోవచ్చు. పొలం గట్ల మీద పల్లాకు తెగులు ఆశించిన కలుపు మొక్కలను పీకిన ఆశయం చేయాలి. పైరు చుట్టూ నాలుగు వరుసల మొక్కజొన్న గాని లేక జొన్న విత్తుకున్నట్లయితే పల్లాకు తెగులను వ్యాపింపచేయు తెల్ల దోమ ప్రక్క పొలాల నుండి వ్యాపించకుండా నివారించుకోవచ్చని తెలిపారు. జీవన ఎరువుల వాడకము ద్వారా మొక్కలకు పోషకాలు మరియు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలియజేశారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వారు విత్తన శుద్ధి కొరకు బీజామృతం తయారీని డెమో ద్వారా చూపించడం జరిగింది. జిగురు అట్టలు, లింగాకర్షకబుట్టలు వాడకము, కషాయాల తయారీ ని గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ జి గాయత్రి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# నల్లపురెడ్డి పల్లెలో పొలంబడి కార్యక్రమాలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** నల్లపురెడ్డిపల్లి గ్రామ రైతుసేవా కేంద్రం నందు మండల వ్యవసాధికారి అధ్యాక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడి ఏ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు స్వచ్ఛందంగా పొలంపిలుస్తోంది కార్యక్రమం లో పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాల గురించి అవగాహన పొందాలన్నారు. ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతు ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన అరటి పంట లో సిగటోక ఆకు మచ్చ తెగులు, గెల వేయని చెట్లకు మరియు గెల వేసిన చెట్ల సంరక్షణకు చేయవలసినటువంటి విధానాలను తెలియజేసారు. వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖిబవ, పి.ఎం.కిసాన్, గురించి వివరిస్తూ సబ్సిడీకి జిప్సం కావలసిన రైతులు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఏపిసిఎన్ఎఫ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఘన జీవామృతం తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమములో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, రైతు సేవ కేంద్రం వ్యవసాయ సహాయకులు రాఘవ, కీర్తన, మల్లికార్జున, ఎలీషా పాల్గొన్నారు.

# స్మశానం వెళ్లేందుకు సీసీ రోడ్డు పరిశీలన



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని బద్వేల్ రోడ్డు వెళ్లే దారిలో ఉన్న శ్మశానంకి వెళ్లేందుకు సీసీ రోడ్ మం జూరు కోసం, అలాగే తోట్లపల్లి బిఆర్ అంబేద్కర్ మహా గురుకుల పాఠశాలకు వెళ్లేందుకు సీసీ రోడ్స్ కోసం పిఆర్ఈఈడిఈ మధులతో కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పరిశీలిం చారు. మీరు వెంట అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మేకల సుధాకర్ నాగయ్య యాదవ్, లగసాని గంగరాజు, సురేంద్ర, శీను తదితరులు ఉన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత



**పులివెందుల, మేజర్‌న్యూస్:** యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని యోగా గురుజీ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ డి రాముడు ప్రజారోగ్య సిబ్బందికి యోగా గురువు వెంకట్రామ్ రెడ్డి తో యోగా ఆవశ్యకతను తెలియజేస్తూ నిత్యం యోగాసనాలు వేస్తే మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండవచ్చునని, ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం అలవాటు చేసుకోవాలని, యోగాసనాల గురించి మన సంస్కృతి సాంప్రదాయాల గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, సాయంత్రం మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం నందు యోగా గురువు వెంకట్రామ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు ముత్తుముల జయరామిరెడ్డిని మంగళవారం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పరామర్శించారు. ఇటీవల జయరామిరెడ్డి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురి అయ్యి చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న గోవిందరెడ్డి జయరామిరెడ్డిని పరామర్శించి, ఆరోగ్య విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బద్వేల్ ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ జయరాం రెడ్డి నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి నా వెన్నటే ఉండి మంచి నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి తో పాటు జడ్పిటిసి అంకన గురివిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులుమండల వైఎస్సార్ సీపీ నాయకులు సూదా రామకృష్ణారెడ్డి మాజీ డిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ పెద్దిరెడ్డి పురుషోత్తంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సగిలి సుదర్శన్, చిత్తా రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు కొండా విజయభాస్కర్ రెడ్డి, గానుగపెంట రమణారెడ్డి కొండ రామసుబ్బారెడ్డి కొండ చిన్న భాస్కర్ రెడ్డి కొండ కృష్ణారెడ్డి తెలికి మురళి తొండం పేరయ్య ముత్తుమల మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డికి బిజేపి సన్మానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వై.ఎం.ఆర్ కాలనీలోని బిజెపి పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు వంకధార నరేంద్ర రావు ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో పాలకమండలి సభ్యునిగా ఎన్నికైనందున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చీతిరాల నాగార్జున రావు మాట్లాడుతూ డాక్టర్ వరుణ్‌కి ఈ అవకాశం రావడం ప్రొద్దుటూరు ప్రజలందరికీ గర్వకారణమన్నారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి మారెళ్ల మల్లికార్జున రావు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే ఈ అవకాశాన్ని పొందిన వరుణ్ కుమార్ ప్రభుత్వానికి మంచి సూచనలు సలహాలు ఇచ్చి గొప్ప పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా కోశాధికారి సి.వి.జయలక్ష్మి, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాయకులు నల్లదిమ్మె కుమారి, శివ నాగిరెడ్డి, గౌరీ, శివకుమార్, పరమేశ్వరరావు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఆఫీస్ చుట్టూ ఎవరిని తిప్పుకోకూడదు**
**తహసిల్దార్ వై.సంజీవరెడ్డి**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రైతులు,విద్యార్థులు వివిధ కరణాలపై రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు విద్యార్థులు తమ సమస్యలు కొరకు కార్యాలయానికి వచ్చినప్పుడు వెంటనే వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని వీఆర్వోలకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోకుండా సమస్యలను పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇక్కడ ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ రీసర్వే తహసిల్దార్ కరిముల్లా, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, జూనియర్ అసిస్టెంట్ చాందిని, వీఆర్వోలు, సర్వేర్లు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన దేవాలయ భూములను రికార్డుల్లో పొందుపరచండి




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలాల పరిధిలో అన్యాక్రాంతమైన భూములను కాపాడాలంటూ, వాటిని రికార్డుల్లో పొందుపరచాలని పులివెందుల గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఈవో వెంకటరమణ రెవెన్యూ అధికారులను కోరారు. ఈ మేరకు పులివెందుల డిప్యూటీ తాసిల్దార్ వెంకటరెడ్డికి ఆయన మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల, లింగాల మండలాల పరిధిలో దాదాపుగా 500 ఎకరాల దేవాదాయ భూములు ఇతర వ్యక్తుల పేరుతో నమోదయి ఉన్నాయని వెల్లడించారు. వీటిని సర్వే చేసి తిరిగి దేవస్థానానికి అప్పగించేలా దేవస్థానం పేరు మీద రిజిస్టర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ మేరకు వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశామని ఆయన తెలిపారు.

# అధిక దిగుబడులు సాధించాలి

**పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏవో కిరణ్ కుమార్ రెడ్డి**




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** పంట సాగులో తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించాలని వల్లూరు మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు, మంగళవారం బాలిగారి పల్లి, ఇసుకపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు, అనంతరం జరిగిన గ్రామ సభలలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మేలైన వంగడాలను ఎన్నుకొని పంట సాగు చేసేటప్పుడు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలన్నారు, వ్యవసాయ అధికారులు అందించే సూచనలు సలహాలు పాటించి వ్యవసాయంలో బాగా రాణించాలన్నారు, వ్యవసాయ శాఖ ద్వారా అందించే ప్రభుత్వ పథకాలను తెలిపారు, అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించామన్నారు, ప్రతి రైతుకు వ్యవసాయ శాఖ ద్వారా లబ్ధి చేకూరేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అంతిమ లక్ష్యం అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు సురేఖ, పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యున్నత స్థాయికి ఎదగాలి

**విద్యతో ఉజ్వాల భవిష్యత్తు – కమలాపురం సిఐ రోషన్**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యలో బాగా రాణించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ అత్యున్నత స్థాయికి వెళ్లాలని కమలాపురం సిఐ రోషన్ విద్యార్థినిలకు సూచించారు, జిల్లా ఎస్పీ ఈజి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలో వల్లూరులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీసు అధికారులు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ దేశానికి సేవ చేయాలన్నారు, దేశ భవిష్యత్తు విద్యార్థులు యువతపై ఆధారపడి ఉంటుందన్న విషయాలను గుర్తుంచుకొని ఆ విధంగా నడుచుకోవాలన్నారు, వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న మాట్లాడుతూ ఫోక్సో యాక్టు పిల్లల భద్రత బాల్య వివాహాలు ఈవ్ టీజింగ్ పై అవగాహన కలిగించారు, సోషల్ మీడియా సైబర్ నేరాలు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు, ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ నసీం మునిషా ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు పోలీసులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు కోర్టులు అండగా ఉంటాయనేందుకు నిదర్శనమే కొమ్మినేని విడుదల.



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాసరావు ఈనెల 8తేదీన అరెస్ట్ అయిన విషయం తెలిసిందే కూట మి ప్రభుత్వంలో చివరకు పాత్రికేయులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే స్వేచ్ఛ లేకుండా పోయిందని, పాత్రికేయులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలు ప్రజల ముందు చెప్పినందుకు అరెస్టు చేయడం దారుణమని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా.తవ్వా వెంకటయ్య పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సోమవారం కొమ్మి నేని శ్రీనివాసరావు విడుదలతో పాత్రితేయులకు కోర్టులు అండగా ఉంటాయన్న విషయం స్పష్టమైందన్నారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర కీలకమైందన్నారు. సాధ్యమైనంత వరకు విశ్వసినీయ సమాచారాన్ని మాత్రమే పాత్రికేయులు ప్రజల ముందు ఉంచుతారని దీనిని పట్ల అపోహలు ఉంటే వారికి నోటీసులు ఇచ్చి వాటిని నిర్ధారించవలసిన ప్రభుత్వాలు వారి బావ ప్రకటన స్వేచ్ఛను హరించడం అన్యాయమన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు అండగా నిలిచి ప్రజాస్వామ్య మనుగడకు తాము ఎప్పుడు రక్షణగా ఉంటామని నిరూపించిన సుప్రీంకోర్టుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని వారు పేర్కొన్నారు.

# డా. ఎన్టీఆర్ వైద్య సేవల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ సమావేశంలో కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** డా.ఎన్టీఆర్ వైద్య సేవల్లో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని.. నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హెచ్చరికలు జారీచేశారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ విభాగం కింద కడప జిల్లా వ్యాప్తంగా 10 నెట్వర్క్ హాస్పిటల్స్ పైన 18 మంది పేషంట్లు ఐవిఆర్ ద్వారా అందించిన ఫిర్యాదుల మేరకు.. కమిటీ విచారణ చేపట్టడం జరిగింది. అందిన ఫిర్యాదులను పరిశీలించి నెట్వర్క్ హాస్పిటల్స్ హాస్పిటల్ వైద్యులు, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘించి డా.ఎన్టీఆర్ వైద్య సేవల్లో అదనపు వసూళ్లకు పాల్పడిన వారిపై పెనాల్టీ కూడా విధించడం జరిగింది. పేషంట్ల నుండి వసూలు చేసిన మొత్తాన్ని వారికి తిరిగి చెల్లించేలా చర్యకు కుడా తీసుకోవడం జరిగింది. ఇలాంటి చర్యలు భవిష్యత్ లో పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలతో పాటు వారి వైద్య వృత్తిని శాస్వితంగా రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా. నాగరాజు, డా. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డా.బాలాంజనేయులు, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, సంబంధిత వైద్య అధికారులు, నెట్వర్క్ ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామునికీ ప్రత్యేక పూజలు




వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక బొడ్డు రాచన్న వీధిలో వెలసిన శ్రీరామునికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వారం శ్రీ సీతారాముల ఆలయం ప్రారం భించి, 41 రోజులైన సందర్భంగా వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొ న్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొత్తూరు రెడ్డయ్య, రాటాల శ్రీకాంత్, ఆదినారాయణ పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



కడప - మేజర్ న్యూస్ కడప ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా మంగళవారం వల్లూరు కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కమలాపురం సి.ఐ ఎస్.కె రోషన్ విద్యార్థిను లకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమా జం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న మాట్లాడుతూ బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలన్నారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశ యా లను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధార పడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవా లన్నారు. అవగాహన కార్యక్రమంలో పోక్సో యా క్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, సోషల్ మీడియాసైబర్ నేరాల పట్ల తీసుకోవా ల్సిన జాగ్రత్తలను కమలాపురం సిఐ ఎస్కె రోషన్ తెలియజేశారు. అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ద్రవ జీవామృతంతో భూమి సారవంతం

## ఏపీసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్




చెన్నూరు మేజర్ న్యూస్: జీవా మృతంతో భూమి సారవంతం అవుతుందని ఏపీసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ రైతులకు తెలిపారు. మండలంలోని చిన్నమాచుపల్లిలో మండల వ్యవసాయ అధి కారి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృ తి వ్యవసాయంతో రైతన్నలకు పూర్తి స్థాయి లో పెట్టుబడి తక్కువగా పంట దిగుబడి ఎక్కు వగా వస్తుందన్నారు. రైతులు వరిలో అధిక దిగుబడి సాధించాలంటే ద్రవ జీవా మృతం తయారు చేసుకోవాలన్నారు. రైతులు ఘన జీవామృతం తయారు చేసుకొని పొలంలో వాడే విధానం గురించి వివరిం చారు. వరిపొలంలో పొలాలను ఖాళీగా ఉంచరాదని వరికి వరికి మధ్యన నెలల్లో నవ ధాన్యాలను భూమిలో చల్లుకోవాలని వాటి వలన భూసా రం పెంచుకోవచ్చున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రెడ్డి నాగేశ్వరి, సి.వెంక టయ్య, నర సింహులు, పూజిత, రమణమ్మ, భరత్‌కుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి గోదాదేవి వెంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు

## 18 నుండి 23 వరకు వైభవంగా ప్రారంభం

## అభయ ఆంజనేయస్వామి ఆలయధర్మకర్త.వెంకటరమణ... అధ్యక్షులు నిమ్మకాయల గురువు రెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలో వెలసీయున్న అత్యంత వైభవంగా శ్రీ మహాలక్ష్మి గోదాదేవి వెంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలుఅత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అభయ ఆంజనేయస్వామిఆలయధర్మకర్త వల్లంకొండు వెంకటరమణ. అధ్య క్షులు నిమ్మకాయల గురువు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబద్వేల్ వైభవంగా పట్టణంలోని సిద్ధవటం రోడ్డు ఫైర్ ఆఫీస్ వెనుక వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయస్వామి దేవాలయం దశమ వార్షిక బ్రహ్మో త్సవాలు ఈనెల 18,వ తారీకు బుధవారం నుండి 23,వ తారీకు సోమవారం వరకు దాతల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వ హిస్తున్నామన్నారు. ఆలయ నిర్వాహకులు వల్లం కొండు వెంకటరమణ మాట్లాడుతూ స్వామివారి దేవస్థానం నిర్మించి పది సంవత్సరాలు కావ డంతో స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా దాతల సహకారముతో కమిటీ సభ్యుల సూచనల మేరకు స్వామివారి బ్రహ్మో త్సవాలను 18,వ తారీఖు బుధవారం సాయంత్రం విశ్వకేశాన ఆరా ధన పుణ్యాహ వచనం రక్షాబంధనం మృత్సం గ్రహణం యాగశా ల ప్రవేశం అంకురార్పణ గరుడ పట ఆదివాసము తీర్థప్రసాద వినియో గం గురువారం ద్వజారోహణం దేవతాహ్వానము మహా కుంభ ఆరా ధన చతుస్థానార్చన తీర్థప్రసాద వినియోగమని సంతాన ప్రాప్తి కొరకు గరుడ ప్రసాదం అనం తరం సాయంత్రం శేష వాహనలో స్వామివారు భక్తులకు దర్శనం కలదు, అలాగే శుక్రవారం ఉదయం చతుర్థానర్చన లక్ష్మీనారా యణ హెూమం వేద స్వస్తిసాయంత్రంహనుమాన్ వాహనం పైన భక్తులకు దర్శనం, అలాగే 21వ తారీకు శనివారం ఉదయం 9గంటల నుండి అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ మహెూ త్సవం కార్యక్రమం కలదు, అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్య క్రమం తదుపరి సాయంత్రం గరుడవాహన సేవలో పురవీధుల లో భక్తులకుస్వామివారు దర్శనం ఇవ్వనన్నారు, స్వామివారి గ్రామోత్స వం వెంబడి వల్లేరవారి పల్లెకు చెందిన శ్రీకృష్ణ కోలాటం మాస్టర్ వెంకీ వారి బృందంకి కోలాటం కలదు,ఆదివారం ఉదయం చతుర్థానర్చన లక్ష్మీ హయగ్రీవ హెూమము వేద స్వస్తి సాయంత్రం తిరుచ్చి వాహన సేవలు భక్తులకు స్వామివారి దర్శనం 23 సోమవారం ఉదయం చక్ర స్నానం, సాయంత్రం ధ్వజారోహణం, మహా పూర్ణాహుతి, కుంభ సంప్రోక్షణ మరియు వైభవంగా స్వామి వారికి పుష్పయాగం మహాదా శీర్వచనం కలదు, కావున స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో పట్ట ణ పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని స్వామి వారి కార్య క్రమాలు తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు తెలియ జేయడ మైనది.అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, గౌరవ సలహా దారులు సీనియర్ అడ్వకేట్ జి, త్రివిక్రమ్ సింగ్, సెక్రటరీ గొడిశిపాటి అంక య్య, వల్లంకొండు శివకుమార్, మెంటా వెంకట నాగేంద్ర, సల్ల గొలు సుల శ్రీనివాసులు, ఆలయ అర్చకులు నడిగట్ల వీరేశాచార్యులు తో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు, బ్రహ్మోత్సవాల్లో భాగం గా ప్రతి దినము స్వామి వారికి వివిధ రకాల కులాలంకరణలతో పూజాది కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని పట్టణంలోని ప్రజలు స్వామివారిని దర్శించుకుని స్వామి వారి అనుగ్రహం పొందలఅని భక్తులకుతీర్థప్రద ప్రసాదాలు అందజేస్తామన్నారు..

# తహశీల్దార్ సంజీవరెడ్డిని సన్మానించిన మండల టిడిపి నాయకులు



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరుకు నూతనంగా బదిలీపై వచ్చిన తహసిల్దార్ సంజీవరెడ్డిని టిడిపి నాయకులు సన్మానిం చారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ ఇంచార్జి పాపి నేని రాంబాబు తహసిల్దార్ సంజీవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కారపు రెడ్డి సంజీవరెడ్డి, కోనేటి హరి, అందే శ్రీనివాసులు, కోనేటి హరి, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, జిల్లెల్ల క్రిష్ణరెడ్డి, బందే ఖాన్, ఆవుల వెంకటసుబ్బారెడ్డి,రాఘవేంద్ర యాదవ్, రేషన్ డీలర్లు శ్రీనివాసులు రెడ్డి, వెంకటసుబ్బయ్య, మహబూబ్ షరీఫ్, సునీల్, చిన్న నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వరం మహాగురుకులం

## బ్రహ్మంగారిమఠంలోని మహా గురుకులం సిద్ధం ఎమ్మెల్యే పుట్టా



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ కడప జిల్లా లోని పేద విద్యార్థులకు అధునాతన వసతులతో నాణ్యమైన విద్యనందించే లక్ష్యం తో బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లిలో డా. బి.ఆర్. అంబేద్కర్ బాలుర మహా గురుకులం విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిం దని, ఈ మహా గురుకులం పేద విద్యార్థులకు ఒక వరం లాంటిదని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజలకు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ బి.మఠం మండలంలోని తొట్లపల్లిలో నూతనం గా ఏర్పాటైన డా.బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో పెండింగ్ పనులు, వసతులు, విద్యార్థుల అడ్మిషన్ సంబంధిత అంశాలపై సంబందిత అధికారులతో మాట్లాడి అన్ని సిద్ధం చేసినట్లు ఆయన తెలి పారు. బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించనుందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థుల కు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో ఈ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పూర్తయ్యే నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌళిక సదుపాయాల కొరత లేకుండా.. రోడ్లు, విద్యుత్, నీటి పైప్ లైన్, గ్రీనరీ, డ్రిప్ ఇరిగేషన్ తదితర అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చామని అన్నారు. అధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో.. చేరేందుకు అర్హులైన పేద విద్యార్థులను ప్రోత్సహించా లన్నారు. జిల్లాలోని ఇతర పాఠశాలల్లో చదువుతూ.. నాణ్యమైన విద్యతో పాటు వసతి సదుపాయాలు కూడా కావాలని కోరుకునే అన్ని కేటగిరీలకు చెందిన పేద విద్యార్థులకు అడ్మిషన్ సదుపాయం కల్పించ డం జరుగుతుందన్నారు. ఈ విషయం లో జిల్లా విద్యాశాఖ అధికా రులు, ఎస్సి, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల అవసరాలను గుర్తించి అవకాశం కల్పించాల న్నారు. కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్ర మోహన్, సాంఘిక సంకేమ గురుకుల విద్యాలయాల జిల్లా కోఆర్డినేటర్ ఉదయశ్రీ, డీఈవో శంశుద్దిన్, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. రామలింగరాజు, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, జోయల్ విజ య్‌కుమార్, కాంట్రాక్టు ఏజెన్సీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపినట్లు ఆయన తెలిపారు. కాబట్టి బ్రహ్మంగారి మఠం మండలం లోని పేద విద్యార్థులతో పాటు, జిల్లాలోని అన్ని ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కొని, మంచిగా చదువుకొని మంచి ఉన్నత స్థాయి కి ఎదగాలని మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కోరుకున్నారు.

# వనిపెంట కెవికే ఆధ్వర్యంలో రైతు సదస్సు



మైదుకూరు మేజర్ న్యూస్ : వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం లెక్కలవారిపల్లిలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ విద్యార్థినులకు పంటల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన కళాశాల, అనంతరాజుపేట, బి.యస్.పి ఉద్యాన మహిళా విద్యార్థినులు, గ్రామీణ ఉద్యాన పని అనుభవ పథకములో భాగంగా ఈ సదస్సును నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాలకృష్ణ ఈ కార్యక్రమం విధివిధానాలు రైతులకు ఏ విధంగా ఉప యోగం, విద్యార్థినిలు రైతుల ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పొందడం, వివిధ పంటల యాజమాన్య పద్ధతులు,భూసార పరీక్షల ఆవశ్యకత, విత్తనశుద్ధి, వివిధ పంటరకాలు, కృషి విజ్ఞాన కేంద్రం చేస్తున్న కార్యాచరణ, ప్రణా ళిక గురించి వివరించారు. డాక్టర్ రామయ్య వివిధ ఉద్యాన పంటల్లో చేపట్టవలసిన సస్యరక్ష చర్యల గురించి వివరించారు. డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి ఉధ్యానపంట రకాల గురించి, పద్ధతుల గురించి వివరించారు. డాక్టర్ బి.ఎస్.కాంతి శ్రీ ఉద్యాన పంటల్లో విలువ ఆధారిత పద్ధతుల గురించి తెలియజేశారు. మైదుకూరు ఉద్యాన శాఖ అధికారి రామకృష్ణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త అధిపతి డాక్టర్ యం. బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉద్యాన కళాశాల అనంతరాజుపేట కీటకశాఖ విభాగం అధిపతి డాక్టర్. యం.రామయ్య, ఉద్యాన అధ్యాపకుడు చంద్రమోహన్ రెడ్డి, మైదుకూరు ఉద్యానశాఖ అధికారి రామకృష్ణ, లెక్కల వారిపల్లె గ్రామ సర్పంచ్ జయభారత్ రెడ్డి, లక్ష్మీదేవి, మాజీ సర్పంచ్ శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అభ్యుదయ రైతులు ప్రతాపరెడ్డి, బాల నరసింహారెడ్డి, రైతులు పాల్గొన్నారు

# వరి పంట నాటు సమయంలో తక్కువ పిలకలు నాటండి : ఏడిఏ కృష్ణమూర్తి




చాపాడు మేజర్ న్యూస్ : వరి పంట నాటు సమయంలో తక్కువ పిలకలు (1-3) మాత్రమే నాటాలని ఏడిఏ కృష్ణమూర్తి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చాపాడు, పల్లవోలు గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవి పద్మలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు ఏడిఏ. కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఏడిఏ మాట్లాడుతూ మండలంలో ప్రధాన పంట వరి కావున వరి పంట నాటు సమయంలో తక్కువ పిలకలు (1-3) మాత్రమే నాటాలని, అలాగే నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. రైతులకు జంక్ సల్ఫేట్ జిప్సం ఎరువులు సబ్సిడీతో అందించడానికి సిద్ధంగా వున్నామని తెలిపారు. కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించ వలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గోపి రామ్, సుబ్బరాయుడు, రైతులు పాల్గొన్నారు.

# యోగతో ఎన్నో ప్రయోజనాలు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. పోరుమామిళ్లలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చెన్న కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పి ఈ టి అనిల్ కుమార్, వెంకటరమణ, లోకనాదం, స్వర్ణలత, ఏఎన్ఎం ఈశ్వరమ్మ లు పేర్కొన్నారు.

# మొక్కలు పెంచడం ఒక సంస్కృతిగా అభివృద్ధి కావాలి

## ఎల్ఐసి రీజనల్ మేనేజర్ పీజీ కుమార వైద్యలింగం



కడప మేజర్ న్యూస్ మొక్కలు పెంచడం ఒక బాధ్యతగా స్వీకరిస్తే, ఒక సంస్కృతిగా అభివృద్ధి చెందితే ఉష్ణతాపం (గ్లోబల్ వార్మింగ్) వల్ల జరిగే అనర్థాలను మానవాళి ఎదుర్కోగలదని ఎల్ఐసి సౌత్ సెంట్రల్ జోన్ (హైదరాబాద్) రీజనల్ మేనేజర్ పీజీ కుమార వైద్యలింగం అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పాలసీలో పర్యావరణ సమతుల్యత కాపాడడం కోసం పనిచేయడం ఒక ముఖ్యమైన బాధ్యత అని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడంలో ఎల్ఐసి అగ్రశ్రేణిలో ఉందని అన్నారు. "ప్లాంట్ ఏ లైఫ్ " పేరుతో విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నా మని అన్నారు. ఈ సంవత్సరం 46 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉష్ణోగ్రతలు పెరగడానికి కార్బన్ ఉద్గారాల వల్ల భూగోళం వేడెక్కడమే కారణమని అన్నారు. ఇది దేశంలో దుర్భిక్ష పరిస్థితులకు దారితీస్తున్న దని అన్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రభుత్వాల ప్రయత్నాలకు పౌర సమాజం, ప్రభుత్వ సంస్థల సహకారం, భాగస్వామ్యం అవసరమని ఆయన అన్నారు. ఆ దిశగా అందరూ ఆలోచించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ జి.కే.ఆర్.వి. రవికుమార్ మాట్లాడుతూ కడప డివిజన్ పాలసీ అమలులో గట్టిగా పని చేస్తున్నదని అన్నారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో మేనేజర్ సత్య ప్రసాద్, అధికారులు రమణ, మహేశ్వర్ రెడ్డి, సుధ, సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో - రైతులకు అవగాహన

## మండల వ్యవసాయ అధికారి రమేష్




లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని లింగాల, లోపట్నుతల గ్రామపంచాయతీలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ మాట్లాడుతూ ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమ ప్రతి మంగళ , బుధవారాల్లో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదే భాగంగా మంగళవారం రైతు సోదరులందరూ కూడా వారు పండించే పంటలలో ఎదుర్కుంటున్న చీడ పీడల సమస్యలుగురించి తెలుసుకుని మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించాలని రైతులకు తెలిపారు. అలాగే లోపట్నుతల గ్రామంలో విజయ్ అనే రైతు సాగు చేసిన మినుము పంటను క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి ఆయన పరిశీలించడం జరిగింది.ప్రస్తుతం ఆ పంట కాలం 15 రోజులు ఉన్నందున పరుగు ఉధృతి గమనించి అసీఫేట్ 900 గ్రాములు మరియు 19:19:19 లు 3 కేజీలు 500 లీటర్ల నీటిలో కలిపి 4 ఎకరాలకు పిచికారి చేసుకోవాలని ఆయన ఆ రైతుకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లింగాల రైతు సేవా కేంద్ర సిబ్బంది విక్టోరియా రాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వివేక్, విజయ్, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వైకాపా చేనేత విభాగ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి ఈశ్వరయ్య



పులివెందుల మేజర్ న్యూస్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సింహాద్రిపురం మండలం షవారు పల్లె గ్రామానికి చెందిన దాసరి ఈశ్వ రయ్య వైకాపా చేనేత విభాగ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితుల య్యారు. వైకాపా ప్రధాన కార్యాలయం నుంచి నియా మక పత్రాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తా నని ఆయన తెలిపారు. తన ఎంపికకు కృషిచేసిన ముఖ్య మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవీ రెడ్డి శివశంకర్ రెడ్డి, సింహాద్రిపురం మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, వైయస్ కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.

# శానిటేషన్ కార్యదర్శులు పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## చెత్తను రోడ్ల వెంబడి వేసే వారిని గుర్తించి జరిమానా విధించండి

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ కార్యదర్శులు రానున్నది వర్షాకాలం సందర్భంగా పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలిఅనిమున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. శానిటేషన్ సెక్రటరీ లతో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్యము శానిటేషన్ సిబ్బందితో సమావేశం పైనిర్వహించిన నట్లుమునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా సెక్రెటరీలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధాన రహదారుల వెంబడి ఉన్న తోపుడు బండ్లు వ్యాపారస్తులకి డస్ట్బిన్లు పంపిణీ చేసి వాటిలో చెత్తను వేయాలని పలుమార్లు చెప్పినప్పటికీ చెత్తను రోడ్డుపైన వేస్తున్నారన్నారు. సాయంత్రం వేళలో ప్రత్యేకంగా చెత్తను తరలించేందుకు వాహనాలు ఏర్పాటు చేసినప్పటికీతోపుడు బండి వ్యాపారస్తులు గాని చాల మంది షాప్ యజమానులు కూడా చెత్త రోడ్డుపైన వేస్తున్నారు. ప్రతిరోజు శానిటేషన్ కార్యదర్శులుఫీల్డ్ లో తిరిగి రోడ్లపైన చెత్త వేసే వారికి జరిమాన విధించా లన్నారు. మున్సిపాలిటీ పరిధిలోనిట్రేడ్ లైసెన్స్లు ప్రతి షాప్కు ఉండేలా చూడాలని తెలిపారు. చెత్తను తోపుల బండి వ్యాపారస్తులు గాని షాప్ యజమానులు ప్రధాన రహదారుల వెంబడి వెయ్యకుండా అవగాహన కల్పించి అలా వేసిన వారిపైతగు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో శానిటేషన్ కార్యదర్శులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించాలి

## మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ ప్రజాసమస్యలు వేగంగా పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య తెలిపారు. మంగళవారం ఆయన నియోజకవర్గ పరిధి లోని యానాది కాలనీ నందు పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆ సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలని స్థానిక పంచాయితీ సెక్రెటరీ రామకృష్ణకి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్యకర్తలు సుబ్బరాయుడు మధు కులయప్ప సుబ్బారావు పాల్గొన్నారు.

# 19న గుండె సంబంధిత వైద్యులు రాక



వేంపల్లె మేజర్ న్యూస్: ఈనెల 19వ తేదీ ప్రముఖ కార్డియాలజీస్ట్ వైద్యులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్‌కి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటు లో ఉన్నాయని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. మరిన్ని సమాచారం కోసం స్థానిక బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# వైఎస్ఆర్ టీయూసి ప్రధాన కార్యదర్శిగా చల్లా బాలాజీ

## మాజీ సిఎం వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌కు కృతజ్ఞతలు



వేంపల్లె మేజర్ న్యూస్: వైఎస్ఆర్ టీయూసి విభాగం ప్రధాన కార్యదర్శిగా చల్లా బాలాజీ నియామకం అయ్యారు. ఇటీవల ఆ పార్టీ అధిష్టానం జిల్లా ఆయా కమిటీల విభాగాలను ప్రకటించింది. ఈ నైపథ్యంలో పులివెందుల నియోజకవర్గానికి సంబంధించి జిల్లా కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శిగా ఆయనను నియామకం చేసింది. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారం నడుచు కుంటూ, పార్టీ పటిష్టతతో పాటు కార్యకర్త లకు ప్రయోజనం కలిగించే విధంగా పని చేస్తానని, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జడ్పీటీసీ ఎమ్.రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీని వాసులుకు కృతజ్ఞతలు తెలిపారు.

# దోపిడీకి గురవుతోన్న పాతకడప చెరువు మట్టి

## కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మామిళ్ళ బాబు



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ కడప నగరంలో నేడు ఎంతో ప్రసిద్ధి గాంచిన చెరువు పాత కడప చెరువు. అయితే ఇవాళ కొంత మంది నాయకులు మట్టిని కూడా వదలకుండా ధనార్జనే ధ్యే యంగా సంపాదించుకుం టున్నారు. టిప్పర్ తిరిగే ప్రదే శం దేవుని కడప చెరువు నుండి బైపాస్ వరకు మట్టిని అన్యాయమగ, ఆక్రముగ తరలించడం దారుణం. ముఖ్యంగా ఈ టిప్పర్లు తిరిగే ప్రదేశంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లలు ఉండటం వలన ఈ టిప్పర్‌ల వలన విద్యార్థి, విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని కాంగ్రెస్ పార్టీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు అన్నారు, విద్యార్థులకు ఏమి జరిగిన దానికి పూర్తి బాధ్యత, పర్మి షన్ ఇచ్చిన అధికారులది, టీడీపీ ప్రభుత్వందే అని అన్నారు.

# బాధితులతో కిక్కరిసిన సచివాలయాలు

## తల్లికి వందనం డబ్బులు పడలేదంటూ కార్యాలయాలు చుట్టూ తల్లులు ప్రదక్షిణలు



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం పథకం జాబితాలో తమ పేరు లేకపోవడంతో బాధితులందరూ సచివాలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. ఎర్రగుంట్ల మండల పరిధిలోని పట్టణము గ్రామాలలో తల్లికి వందన పథకం జాబితాలో పేరు లేకపోవడంతో అయోమయంలో పడి తల్లులందరు తమ ఆధార్ కార్డులు రేషన్ కార్డులు కరెంట్ బిల్లులు ఇంటి పనులు తీసుకొని గ్రీవెన్స్ చేయడానికి చుట్టూ తిరుగుతున్నారు .తల్లులు బారులు చేరుతున్నారు. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో చాలామందికి తల్లికి వందనం జాబితాలో రాలేదని బాధితులు వాపోతున్నారు ఒక ఆరో వార్డు సచివాలయం పరిధిలోనే సుమారు 175 మందికి తల్లికి వందనం పథకం కింద అనర్హత ఉందని జాబితా వచ్చింది. బాధితులు తమ వద్ద ఉన్న ఆధారాల తీసుకొని గ్రీవెన్స్ చేయడానికి సచివాలయం వద్దకు బారులు తీరారు.

# దళితుల భూములు దళితులకే చెందాలి

## దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మడగలం ప్రసాద్




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ప్రభుత్వం దళితులకు మంజూరు చేసిన భూములు దళితులకే చెందాలని, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు మడగలం ప్రసాద్ అన్నారు. మంగళవారం రెండవ రోజు ఆర్డీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల సమస్యలు పాలకులకు అధికారులకు, ఏమాత్రం పట్టడం లేదని దళితులు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారి సమస్యలను పరిష్కరించడంలో అధికార యంత్రాంగం, పాలకవర్గాలు పూర్తిగా విఫలం చెందాయని అన్నారు. అధికారులు పేదల సమస్యలను పరిష్కరించడానికి ఉన్నారా! అధికారం దర్పం కలిగి పెత్తందారుల ముదుపుల కోసం ఉన్నారా? అని ఆయన ప్రశ్నించారు. దళితుల భూమిని దళితులకు కేటాయించడంలో ఏళ్లకు ఏళ్లుగా నిర్లక్ష్యం నీడల వెంటాడుతుంది ఎందుకని అడిగారు, దళితులను వారి భూమిలోకి రానివ్వకుండా అడ్డుకుంటూ ప్రత్యక్ష దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్న వెంకట సుబ్బారెడ్డి, నిర్మలమ్మ నరసింహులు తదితర వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దళితుల భూములను దళితులకు కేటాయించాలని ఆయన డిమాండ్. ఆర్డీవో కార్యాలయం నందు చేస్తున్న నిరాహార దీక్షల సమస్యలపై అధికార యంత్రాంగం పరిష్కార మార్గం చూపాలని లేని పక్షాన ఈ ఉద్యమాన్ని రానున్న రోజుల్లో మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు

# నాడు నేడు,నాబార్డ్ పనులు పూర్తి చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎద్దు,రాహుల్




బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ ప్లస్ ఇంటర్ కాలేజ్ ని ప్రారం భించాలని, నాడు నేడు, నాబార్డ్ కార్యక్రమంలో భాగంగా అనేక ప్రభుత్వ స్కూల్స్, కాలేజీ భవనాలు పూర్తిచేసే విద్యార్థులు విద్యన అభ్య సించే విధంగా చూడాలని ,ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ , భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)గా డిమాండ్ చేస్తూ, మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ నందు విలేకరుల సమావేశంలో నిర్వహిం చడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు డు ఎద్దు,రాహుల్ జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ మాట్లాడుతూ బ్రహ్మం గారి మఠంలోని తోట్లపల్లిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే భవనాలు, వసతులు పూర్తయినప్పటికీ ఇంతవరకు ప్రారంభించకపోవడం చాలా దారుణం వీటిపైన విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్య మొండివైఖరి వీడి వెంటనే గురుకుల పాఠశాలను ప్రారంభించాలని, కావున స్థానిక మండలంలో ఉన్న అనేక నాడు నేడు,నాబార్డ్ కార్యక్రమం పనులలో సమగ్ర విచారణ జరిపి, పాఠశాలలను పూర్తి చేయాలని, మండలం లోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) కోరుతున్నాం, లేనిపక్షంలో మండల జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సందీప్ పాల్గొన్నారు.

# మహాసభను జయప్రదం చేయండి

## కరపత్రాలు విడుదల చేసిన సిపిఐ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. ఈనెల 23వ తేదీన సిపిఐ 10వ మండల మహాసభ విజయవంతం చేయాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, కార్యవర్గ సభ్యులు చెన్నయ్య లు పార్టీ సభ్యులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండల మహాసభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య , సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ నియోజకవర్గంలోని కార్యవర్గ సభ్యులు హాజరవుతారన్నారు. మండల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల ఆకలి తీర్చడానికి రైతన్న కోసం ప్రాజెక్టులు పంట కాలవలు పూర్తి చేయాలని, అభివృద్ధి ధ్యేయంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేస్తూనే ఉంటామని సిపిఐ 10 వ మండల మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. అలాగే భవిష్యత్తు పోరాటాలకు నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య, శ్రీనివాసులు, శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, విష్ణు, రామసుబ్బయ్య, చాంద్ భాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామునికీ ప్రత్యేక పూజలు



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక బొడ్డు రాచన్న వీధిలో వెలసిన శ్రీరామునికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వారం శ్రీ సీతారాముల ఆలయం ప్రారం భించి, 41 రోజులైన సందర్భంగా వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొ న్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొత్తూరు రెడ్డయ్య, రాటాల శ్రీకాంత్, ఆదినారాయణ పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



కడప - మేజర్ న్యూస్ కడప ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా మంగళవారం వల్లూరు కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కమలాపురం సి.ఐ ఎస్.కె రోషన్ విద్యార్థిను లకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమా జం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న మాట్లాడుతూ బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలన్నారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశ యా లను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధార పడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవా లన్నారు. అవగాహన కార్యక్రమంలో పోక్సో యా క్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, సోషల్ మీడియాసైబర్ నేరాల పట్ల తీసుకోవా ల్సిన జాగ్రత్తలను కమలాపురం సిఐ ఎస్కె రోషన్ తెలియజేశారు. అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ద్రవ జీవామృతంతో భూమి సారవంతం

### ఏపీసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్




చెన్నూరు మేజర్ న్యూస్: జీవా మృతంతో భూమి సారవంతం అవుతుందని ఏపీసిఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ రైతులకు తెలిపారు. మండలంలోని చిన్నమాచుపల్లిలో మండల వ్యవసాయ అధి కారి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృ తి వ్యవసాయంతో రైతన్నలకు పూర్తి స్థాయి లో పెట్టుబడి తక్కువగా పంట దిగుబడి ఎక్కు వగా వస్తుందన్నారు. రైతులు వరిలో అధిక దిగుబడి సాధించాలంటే ద్రవ జీవా మృతం తయారు చేసుకోవాలన్నారు. రైతులు ఘన జీవామృతం తయారు చేసుకొని పొలంలో వాడే విధానం గురించి వివరిం చారు. వరిపొలంలో పొలాలను ఖాళీగా ఉంచరాదని వరికి వరికి మధ్యన నెలల్లో నవ ధాన్యాలను భూమిలో చల్లుకోవాలని వాటి వలన భూసా రం పెంచుకోవచ్చున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రెడ్డి నాగేశ్వరి, సి.వెంక టయ్య, నర సింహులు, పూజిత, రమణమ్మ, భరత్‌కుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి గోదాదేవి వెంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు

### 18 నుండి 23 వరకు వైభవంగా ప్రారంభం

### అభయ ఆంజనేయస్వామి ఆలయధర్మకర్త.వెంకటరమణ... అధ్యక్షులు నిమ్మకాయల గురువు రెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ పట్టణంలో వెలసీయున్న అత్యంత వైభవంగా శ్రీ మహాలక్ష్మి గోదాదేవి వెంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాలుఅత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అభయ ఆంజనేయస్వామిఆలయధర్మకర్త వల్లంకొండు వెంకటరమణ. అధ్య క్షులు నిమ్మకాయల గురువు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబద్వేల్ వైభవంగా పట్టణంలోని సిద్ధవటం రోడ్డు ఫైర్ ఆఫీస్ వెనుక వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయస్వామి దేవాలయం దశమ వార్షిక బ్రహ్మో త్సవాలు ఈనెల 18,వ తారీకు బుధవారం నుండి 23,వ తారీకు సోమవారం వరకు దాతల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వ హిస్తున్నామన్నారు. ఆలయ నిర్వాహకులు వల్లం కొండు వెంకటరమణ మాట్లాడుతూ స్వామివారి దేవసా ధ్నం నిర్మించి పది సంవత్సరాలు కావడంతో స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా దాతల సహకారముతో కమిటీ సభ్యుల సూచనల మేరకు స్వామివారి బ్రహ్మో త్సవాలను 18,వ తారీఖు బుధవారం సాయంత్రం విశ్వకేశాన ఆరా ధన పుణ్యాహ వచనం రక్షాబంధనం మృత్సం గ్రహణం యాగశా ల ప్రవేశం అంకురార్పణ గరుడ పట ఆదివాసము తీర్థప్ర సాద వినియో గం గురువారం ద్వజారోహణం దేవతాహ్వానము మహా కుంభ ఆరా ధన చతుస్థానార్చన తీర్థప్రసాద వినియోగమని సంతాన ప్రాప్తి కొరకు గరుడ ప్రసాదం అనం తరం సాయంత్రం శేష వాహనలో స్వామివారు భక్తు లకు దర్శనం కలదు, అలాగే శుక్రవారం ఉదయం చతుర్థానర్చన లక్ష్మీనారా యణ హెూమం వేద స్వస్తిసాయంత్రంహనుమాన్ వాహనం పైన భక్తులకు దర్శనం, అలాగే 21వ తారీకు శనివారం ఉదయం 9గంటల నుండి అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణ మహో త్సవం కార్యక్రమం కలదు, అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్య క్రమం తదుపరి సాయంత్రం గరుడవాహన సేవలో పురవీధుల లో భక్తులకు స్వామివారు దర్శనం ఇవ్వనన్నారు, స్వామివారి గ్రామోత్స వం వెంబడి వల్లేరవారి పల్లెకు చెందిన శ్రీకృష్ణ కోలాటం మాస్టర్ వెంకీ వారి బృందంకి కోలాటం కలదు,ఆదివారం ఉదయం చతుర్థానర్చన లక్ష్మీ హయగ్రీవ హెూమము వేద స్వస్తి సాయంత్రం తిరుచ్చి వాహన సేవలు భక్తులకు స్వామివారి దర్శనం 23 సోమవారం ఉదయం చక్ర స్నానం, సాయంత్రం ధ్వజారోహణం, మహా పూర్ణాహుతి, కుంభ సంప్రోక్షణ మరియు వైభవంగా స్వామి వారికి పుష్పయాగం మహాదా శీర్వచనం కలదు, కావున స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో పట్ట ణ పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని స్వామి వారి కార్య క్రమాలు తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు తెలియ జేయడ మైనది.అధ్యక్షులు నిమ్మకాయల గురివిరెడ్డి, గౌరవ సలహా దారులు సీనియర్ అడ్వకేట్ జి, త్రివిక్రమ్ సింగ్, సెక్రటరీ గొడిశిపాటి అంక య్య, వల్లంకొండు శివకుమార్, మెంటా వెంకట నాగేంద్ర, సల్ల గొలు సుల శ్రీనివాసులు, ఆలయ అర్చకులు నడి గట్ల వీరేశాచార్యులుతో పాటు పలువురు కమి టీ సభ్యులు తెలిపారు, బ్రహ్మోత్స వాల్లో భా గంగా ప్రతి దినము స్వామి వారికి వివిధ రకాల కులాలంకరణలతో పూజాది కార్యక్ర మాలు నిర్వహి స్తున్నామని పట్ట ణంలోని ప్రజలు స్వామివారిని దర్శించు కుని స్వామి వారి అనుగ్రహం పొందలఅని భక్తులకు తీర్థప్రద ప్రసాదాలు అందజేస్తామన్నారు..



## తహశీల్దార్ సంజీవరెడ్డిని సన్మానించిన మండల టిడిపి నాయకులు



దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరుకు నూతనంగా బదిలీపై వచ్చిన తహసిల్దార్ సంజీవరెడ్డిని టిడిపి నాయకులు సన్మానిం చారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టణ ఇంచార్జి పాపి నేని రాంబాబు తహసిల్దార్ సంజీవరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కారపు రెడ్డి సంజీవరెడ్డి, కోనేటి హరి, అందే శ్రీనివాసులు, కోనేటి హరి, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, జిల్లెల్ల క్రిష్ణరెడ్డి, బందే ఖాన్, ఆవుల వెంకటసుబ్బారెడ్డి,రాఘవేంద్ర యాదవ్, రేషన్ డీలర్లు శ్రీనివాసులు రెడ్డి, వెంకటసుబ్బయ్య, మహబూబ్ షరీఫ్, సునీల్, చిన్న నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు వరం మహాగురుకులం

### బ్రహ్మంగారిమఠంలోని మహా గురుకులం సిద్ధం ఎమ్మెల్యే పుట్టా



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ కడప జిల్లా లోని పేద విద్యార్థులకు అధునాతన వసతులతో నాణ్యమైన విద్యనందించే లక్ష్యం తో బ్రహ్మంగారిమఠం మండలం తోట్లపల్లిలో డా. బి.ఆర్. అంబేద్కర్ బాలుర మహా గురుకులం విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిం దని, ఈ మహా గురుకులం పేద విద్యార్థులకు ఒక వరం లాంటిదని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజలకు తెలిపారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ బి.మఠం మండలంలోని తొట్లపల్లిలో నూతనం గా ఏర్పాటైన డా.బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం (బాలుర) విద్యాలయంలో పెండింగ్ పనులు, వసతులు, విద్యార్థుల అడ్మిషన్ సంబందిత అంశాలపై సంబందిత అధికారులతో మాట్లాడి అన్ని సిద్ధం చేసినట్లు ఆయన తెలి పారు. బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించనుందన్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థుల కు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో ఈ విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పూర్తయ్యే నాటికి మహా గురుకులంలో ఎలాంటి మౌళిక సదుపాయాల కొరత లేకుండా.. రోడ్లు, విద్యుత్, నీటి పైప్ లైన్, గ్రీనరీ, డ్రిప్ ఇరిగేషన్ తదితర అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చామని అన్నారు. అధునాథనమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించే మహా గురుకులంలో.. చేరేందుకు అర్హులైన పేద విద్యార్థులను ప్రోత్సహించా లన్నారు. జిల్లాలోని ఇతర పాఠశాలల్లో చదువుతూ.. నాణ్యమైన విద్యతో పాటు వసతి సదుపాయాలు కూడా కావాలని కోరుకునే అన్ని కేటగిరీలకు చెందిన పేద విద్యార్థులకు అడ్మిషన్ సదుపాయం కల్పించ డం జరుగుతుందన్నారు. ఈ విషయం లో జిల్లా విద్యాశాఖ అధికా రులు, ఎస్సి, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థుల అవసరాలను గుర్తించి అవకాశం కల్పించాల న్నారు. కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్ర మోహన్, సాంఘిక సంకేమ గురుకుల విద్యాలయాల జిల్లా కోఆర్డినేటర్ ఉదయశ్రీ, డీఈవో శంశుద్దీన్, ఎస్ఎస్ఏ ఎపిసి ఎ. రామలింగరాజు, సోషల్ వెల్ఫర్ డిడి సరస్వతి, పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి, జోయల్ విజ య్‌కుమార్, కాంట్రాక్టు ఏజెన్సీ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపినట్లు ఆయన తెలిపారు. కాబట్టి బ్రహ్మంగారి మఠం మండలం లోని పేద విద్యార్థులతో పాటు, జిల్లాలోని అన్ని ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కొని, మంచిగా చదువుకొని మంచి ఉన్నత స్థాయి కి ఎదగాలని మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కోరుకున్నారు.